నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం 28 జనవరి 2023

సిబ్బందికి వచ్చే బెనిఫిట్స్ త్వరగా చేయండి : ఎస్పీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో మన సిబ్బందికి రావలసిన జీతభత్యాలు రావాలా అలవెన్సులు మొదలగు వాటిని త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ నరసింహ పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు సమావేశహాలలో పరిపాలన సిబ్బందితో సమావేశమై అందరిని పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్యనిర్వాహక సిబ్బంది అందరూ ఎక్కడెక్కడో విధులు నిర్వహిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. వారికి చెందవలసిన అన్ని రకాల బెనిఫిట్స్ జీతం బత్యాలు, రవాణా అలవెన్సు లీవులు ఇతర ఏమున్న గాని త్వరగా చేయమని ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు, ఏవో రుక్మిణి , పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్, వెంకటయ్య ఆర్గనై జయింగ్ సెక్రటరీ చిన్న మద్దిలేటి, కోశాధికారి ప్రసాద్,అసోసియేషన్ తరపున జిల్లా ఎస్పీ కె నరసింహని మర్యాదపూర్వకంగా కలిశారు.

నేడు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ రాక..



ఊరుకొండ : ఊర్కొండ మండలంలోని ఊర్కొండ పేట శ్రీ పబ్బతి అభయాంజనేయ స్వామి ముగింపు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తున్నట్లు మాధారం సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమా వేశంలో తెలిపారు. ఊర్కొండ కేంద్రం నుండి ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం వరకు బైకు ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

దళిత బందులో
'దళారులదే రాజ్యం'

- దళిత బందు ఎంపికలో 'దౌర్భాగ్యం'
- దళిత బందులో 'అవకతవకలు '
- చక్రం తిప్పుతున్న ఎమ్మెల్యేలు, మంత్రులు
- అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం
- నిజాయితి లబ్ధిదారులను గుర్తించాలి : కేవీపీఎస్ నాయకులు



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దళిత యువకులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తీసుకోచ్చింది. ఈ పథకంతో పాటు జిల్లాలో 50 వేలు లక్ష 2 లక్షలు ఐదు లక్షలు, 10 లక్షల రుణాలను సబ్సిడీతో ఇచ్చేందుకు కొన్ని యూనిట్లను ఎంపిక చేశారు. కోళ్ళ, గేదెలు, ఆవులు, హార్టికల్చర్ వంటి పథకాలను యువతకు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించారు. రాష్ట్ర బడ్జెట్లో 18 వేల కోట్లు కేటాయించి ఏడాది కావస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో పథకాన్ని అమలు చేయడం లేదు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొదట అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించారు.మిగతా నియోజకవర్గాలలో ఒక్కో నియోజకవర్గానికి 100 యూనిట్లను మంజూరు చేశారు. పైలెట్ ప్రాజెక్టు చేసిన చారకొండ మండలానికి 1407 దళిత బంధు కింద ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు. దళిత బంధుతో,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 10 లక్షల యూనిట్లు 42 ఇప్పటికే లబ్దిదారులకు అందజేశారు. 50వేల102 యూనిట్లు లబ్దిదారులకు ఇచ్చారు. ముఖ్యంగా దళిత బంధు కింద 31 యూనిట్లక ుగాను 2 యూనిట్లు డైరీ పౌల్ట్రీ ఫామ్ లు అందజేశారు. 39 డైరీ ఫామ్‌లు లబ్దాదారులకు అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సరపరా చేసే పథకాలలో ఎమ్మెల్యేలు, మంత్రులకు పంపిణీ బాధ్యత ప్రభుత్వం అప్ప గించింది. దీనివల్ల నిజమైన లబ్దిదారులకు అందడం లేదు. ఎక్కువ శాతం సమీప టీఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు మాత్రమే కార్పొరేషన్ రుణాలు అందుతున్నాయి. దళిత బంధు రుణాలను నేరుగా కలెక్టరే ఇవ్వాలని ఎంపిక సైతం కలెక్టర్ ద్వారానే నిర్వహించాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ఇప్పటికే మొదటి దఫా జరిగిన పంపిణీలో అనేక అవకతకులు జరిగినట్లు తెలుస్తోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజక వర్గాలున్నాయి. 14 దళిత బంధు యూనిట్లను ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాలో రాజకీయ నాయకులు ఎమ్మెల్యేలు, మంత్రుల ప్రయోగం వల్ల దళిత బంధు పథకం నీరుగారి పోతుంది. నేరుగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీలను మేము చెప్పిన వారికే ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేయడం శోచ నీయం. మంత్రులు ఎమ్మెల్యేలు తమ లెటర్ ప్యాడ్ మీద ఇచ్చిన పేర్లను ఆధారంగా దళిత బందును ఎంపిక చేయడం వల్ల నిజమైన అర్హులకు అవకాశం దక్కడం లేదు.

దళితులను ఆర్థికంగా ఎదిగించడానికి ఎస్సీ కార్పొరేషను ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఉపాధి కల్పించడంతోపాటు వారిలో ఉన్న నైపుణ్యతను వెలికి తీసి దళిత యువతీ యువకులను ప్రయోజకులను చేయాలని ప్రభుత్వ లక్ష్యం. ఇప్పుడు ఆ లక్ష్యం నీరు గారిపోతోంది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిజమైన లబ్ధిదారులకు అందాల్సిన పథకాలు దళారులు ఇష్టారాజ్యంగా ఉపయోగిం చుకుంటున్నారు. వివిధ కోర్సులలో శిక్షణ పొంది వృత్తిలో నైపుణ్యం సాధించిన వారిని వదిలి ఇటువంటి శిక్షణ లేని వారిని ఎమ్మెల్యే మంత్రులు సిఫారసు చేసిన వారిని ఎంపిక చేయడం దౌర్భాగ్యమని పలువురు తెలిపారు.

యూనిట్లను ఎంపిక చేసి గ్రౌండ్ చేయడంలోను అవకతవకలు

ముఖ్యంగా డైరీ పౌల్ట్రీ ఫార్ములు తీసుకుంటున్న దళితులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి.స్థానికంగా పెంచిన ఆవులను, గేదెలిస్తే ఇక్కడి వాతావరణానికి తట్టుకుంటాయి. తమిళనాడు, మహారాష్ట్ర నుంచి పశువులను తెప్పించి ఇవ్వడం వల్ల అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. పశువులను తెచ్చిన తర్వాత ఇక్కడ వాతావరణం సరిపడక మత్యువాత పడుతున్నాయి. ముఖ్యంగా పాలను సైతం తగ్గిస్తున్నాయి. లబ్దిదారులను దృష్టిలో పెట్టుకొని ఇక్కడి ఆవులకే అవకాశం చాలా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.



దళిత బంధు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం గత బడ్జెట్లో దళిత బంధు కోసం 17,700 కోట్లను కేటాయించింది. మొదట నియోజక వర్గం. వచ్చే బడ్జెట్లో దళిత బంధు కోసం మరిన్ని నిధులు కేటాయించి త్వరితగతిన లబ్దిదారులను ఎంపిక చేయాలి. నిరుద్యోగులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రకటన రాకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం.

అంతటికాశన్న, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు నాగర్ కర్నూల్

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



మహమ్మదాబాద్ : మండలం పరిధిలోని చౌదరి పల్లి పెద్ద తాండా గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శ్రీ కాళికా దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, పంచముఖ హనుమాన్ మందిరం నిర్మాణ భూమి పూజ పనులను ప్రారంభించారు. అదేవిధంగా దేశాయిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు, దేశాయిపల్లి ఎక్స్ రోడ్ లోని బస్టాండ్ పునరుద్ధరణ చేపట్టి పునర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాదవి రాజ్ కుమార్ రెడ్డి,జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి ఆర్టీసీ డిఎం పవిత్ర,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,కుల్కచర్ల ఎంపీపీ సత్య హరిచంద్ర ,జెడ్పీటీసీ కే రాందాస్ నాయక్ ,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెంట్యా నాయక్, సర్పంచులు రఘు యాదవ్,కిరణ్ కుమార్ రెడ్డి, పెద్ద తండా శ్రీదేవి, ఎంపీటీసీ సోనిబై లోకేష్ ,గామ పెద్దలు దేవిజా నాయక్, పాల్గొన్నారు.

'సామాజిక కార్యకర్తపై బైండోవర్ కేసు ఎత్తివేయాలి '



మహబూబ్ నగర్ :భూత్పూర్ మండలం హస్నాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పై పెట్టిన బైండోవర్ కేసు ఎత్తివేయాలని బావ ప్రకటన స్వేచ్ఛ జేఏసీ ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. శుక్రవారం బావ ప్రకటన స్వేచ్ఛ జేఏసీ ఒక ప్రతినిధి బృందం భూత్పూర్ ఎస్సై ,తహసీల్దార్ ను కలిసి హస్నాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పై పెట్టిన బైండోవర్ కేసు గురించి తెలుసుకోవడం చర్చించారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ జేఏసీ ప్రతినిధి బృందం వి. కురుమూర్తి,, సీఐటీయూ నల్లవెల్లి కురుమూర్తి, సి.వెంకటేష్,, ఆర్. అల్వాల్ రెడ్డి, అంబేద్కర్ జాతర సుధాకర్ ,లక్ష్మయ్య, కాడం బాలరాజ్, మాల మహానాడు మిట్ట మీది బాలరాజు, ప్రగతిశీల ప్రజా ఫ్రంట్ ప్రవీణ్, రవి కిరణ్, బుర్ర సురేష్, చైతన్య మహిళా సంఘం శ్రీదేవి, ఐద్వా వి. పద్మ ,ప్రజా గాయకుడు జక్కగోపాల్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాగభూషణ్ తదితరులు రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ పై జరుగుతున్న దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. వెంటనే బైండోవర్ కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. .లేని పక్షంలో స్వేచ్ఛ జేఏసీ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

తాగిన మైకంలో తల్లి,తండ్రి, భార్యని కత్తితో పొడిచిన కొడుకు

బాలానగర్ : తాగిన మైకంలో తండ్రి,తల్లి,భార్యను కత్తితో పొడిచి గాయపరిచిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని నేరలపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై జయప్రసాద్ కథనం ప్రకారం బాలరాజు అనే ప్రబుద్ధుడు భార్య అనుషను తాగడానికి డబ్బులు ఇవ్వమని వేధించి కొట్టడంతో తన కుమారుడు నాని అనే కుమార్ తాతా అవ్వకు చెప్పడంతో వారు ఇరువురు ఏమిటని ప్రశ్నించగా కత్తిపీట తీసుకొని తల్లి బాలమ్మ కడుపులో పొడవుగా పేగులు బయటకు వచ్చాయన్నారు. తండ్రి భీమయ్య చెయ్యి నరికి వేయడంతో ముగ్గురు ఇంట్లో అస్వస్థపడి ఉండటంతో 108 సహాయంతో బాలానగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడి నుంచి హైదరాబాద్ ఉస్మాని ఆసుపత్రికి పంపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై జయప్రసాద్ తెలిపారు

కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా పీర్ మొహమ్మద్ సాధిక్



మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ గా జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పీర్ మహ్మద్ సాధిక్ నియామకం అయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు జహీర్ అఖ్తర్ నియామకపత్రం అందజేశారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపై ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు జహీర్ అఖ్తర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత. మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఖాజా అజ్మత్ అలీ, జడ్చర్ల మాజీ సర్పంచ్ బుక్కా వెంకటేశ్, నాయకులు లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ బాద్రీ, మహ్మద్ అవేజ్, జహీర్. అలీం. షాఫైసల్, ఫహీం. ఫక్రుద్దీన్, రాఘవేందర్ రాజు, నాగరాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



రాజాపూర్ : రాజాపూర్ మండ లంలోనీ రాజా పూర్ గ్రామ పంచాయతీకి చెందిన చాకలి వెంకటయ్య (54) అనా రోగ్యంతో మరణించారు. వెంకటయ్య మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి తెలిపిన అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. రాజాపూర్ మండలంలోనీ రాజాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన సామ చెన్నమ్మ (65) అనారోగ్యంతో మరణించారు..మృతికి యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపాడు.కార్యక్రమంలో రాజాపూర్ మండల సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బచ్చిరెడ్డి వార్డ్ మెంబర్ అచ్చయ్య డైరెక్టర్ తిరుపతయ్య రాజాపూర్ మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు రాచమల్ల యాదయ్య, రాజపూర్ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు మల్లెపాగ రామకృష్ణ, పల్లె నాగరాజు, అల్లే మల్లేష్ పాలకొండ ,వెంకటయ్య చాకలి నరసింహులు, ఉన్నారు.

'విద్యాభివృద్ధికి కృషి చేస్తా '



గండీడ్ : ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచి ఫలితాలను తీసుకు రావాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గండీడ్,సల్కర్ పెట్,బల్సూర్ గొండ ,వెన్నచెడ్ , చిన్నవార్వాల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు బిఎంఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ సంవత్సరం గండీడ్ మండల ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మయ్య ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మహమ్మదాబాద్ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి,రామ్ లాల్, బిఎంఆర్ సభ్యులు కార్యకర్తలునాయకులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

' ఫోటో గ్రాఫర్లకు అండగా ఉంటాం '

కందనూలు : కుటుంబ పోషణ కోసం వృత్తి అవసరం ప్రాణం చాలా ముఖ్యమైన విషయం దృష్టిలో పెట్టుకోవాలని ఫోటో వీడియో గ్రాఫర్ల జిల్లా అధ్యక్షుడు నేతాజీ గౌడ్ అన్నారు. ఫోటో గ్రాఫర్ ఖయ్యాం శుక్రవారం వృత్తి నిర్వహణలో భాగంగా కొల్లాపూర్ పట్టణంలోని వివాహ వేడుకకు బైక్ పై వెళుతుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు నేతాజీ గౌడ్ చికిత్స పొందుతున్న ఖయ్యాం పరిస్థితి తెలుసుకొని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితి మెరుగ్గానే ఉందని వైద్యులు చెప్పారని అతనికి తెలిపారు.జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్లకు జిల్లా రాష్ట్ర సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పరామర్శించారు. వారి వెంట ఫోటోగ్రాఫర్లు శ్రీను బుషిపాగా, బెల్లం నరసింహ, శివ, శంకర్ ,చారి తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా టీచర్ల బదిలీ, పదోన్నతులను చేపట్టాలి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవ తెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలో టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేపట్టాలని, అవినీతికి తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన, రాష్ట్ర విద్యాశాఖ మౌలిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డితో కలిసి టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ, మన ఊరు - మన బడి, మోడల్ పాఠశాలల నిర్మాణం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో విద్యాశాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి ఆదేశాలతో టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టామని ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీచర్ల బదిలీలు,పదోన్నతుల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా,అవినీతికి తావులేకుండా ఆన్ లైన్ విధానంలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు. ప్రతి జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు సీనియార్టి జాబితా, ఖాళీల జాబితా ఆన్ లైన్ లో ప్రదర్శించాలని, వాటిలో అభ్యంతరాలను ఉపాధ్యాయుల నుంచి స్వీకరిం చాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయుల కోసం తాత్కాలికంగా మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. మన ఊరు - మన బడి కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయడంలో కలెక్టర్లు కీలక పాత్ర పోషించారని ఆమె తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరిగేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆమె సూచించారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన మోడల్ పాఠశాలలు ప్రారంభానికి సన్నద్ధం చేయాలన్నారు. అనంతరం .జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలో మన ఊరు - మన బడి, మోడల్ పాఠశాలల కింద 28 పాఠశాలల పనులు పూర్తి చేశామని తెలిపారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. పాఠశాలల్లో ఎన్ఆర్ఈజి. ఎస్. కింద చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఆశిష్ సంగ్వాన, డీఈవో రవీందర్, పంచాయతీరాజ్ ఈ ఈ మల్లయ్య, ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు, పాల్గొన్నారు.

అంగన్వాడీలకు బడ్జెట్ పెంచాలి : సీఐటీయూ





మహబూబ్ నగర్ : అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిడిపిఓ ఆఫీసుల ముందు ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలయ్యలు అంగన్వాడీ పీడీ జరిన బేగంని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో, పార్లమెంటు సమావేశాల్లోనూ అంగన్వాడీలకు అధిక బడ్జెట్ కేటాయించాలన్నారు.ఐసిడిఎస్ లను సురక్షిం చాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు నిర్వహించే కార్యక్రమాలకు ఈవెంట్స్ ఇచ్చే డబ్బులు 250 నుండి 2000 పెంచాలని .జీవో నెంబర్ 14, 19 ,8 లను వెంటనే సవరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుష్ప, ప్రభావతులు ఉన్నారు.

జడ్చర్ల : అంగన్ వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీల సమస్యల సాధన నేపథ్యంలో శుక్రవారం జడ్చర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది పని చేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు సరోజ, లీలావతి, రాజ్యలక్ష్మి, గౌసియా బేగం, పద్మ, మహేశ్వరి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో ఐక్యత ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం..!

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

దాదాపు 6 నెలల క్రితం కల్వకుర్తి నియోజకవర్గం లో కి రంగ ప్రవేశం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడుతున్నారు. పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా సామాజిక సేవా కార్యక్రమాలతో దూసుకుపోతున్నారు. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించారు. నిరుపేద కుటుంబాలలో ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతుంటే మీకు అండగా నేనున్నా నంటూ తక్షణ సహాయం అందించి ఆదుకుంటున్నారు. అంతే కాకుండా నిరుపేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయంగా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కొంత ఆసరాగా నిలబడుతున్నాడు. నియోజవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు లక్షలాది రూపాయల విరాళం అందజేశారు. కల్వకుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో దాదాపు రెండు లక్షల రూపాయల విరాళం అందించి విద్యార్థులకు సురక్షితమైన మినరల్ వాటర్ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలో దాదాపు నాలుగు దేవాలయాల అభివృద్ధికి లక్షలాది రూపాయల విరాళం అందించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజవర్గంలోని దాదాపు అన్ని గ్రామాలలో ఏదో ఒక రూపంలో సేవలు అందినట్లు ఫౌండేషన్ సభ్యులు చెబుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గంలో అనేక గ్రామాలలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ముగ్గుల పోటీలు తదితర క్రీడలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు.

-అమెరికా నుండి వచ్చి సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ...

అమెరికాలో పలు వ్యాపారాలు చేసి సొంత ప్రాంతానికి నా వంతు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో ఐక్యత ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గంలో అడుగుపెట్టిన అనతి కాలంలోనే పలువురి మన్ననలు పొందుతూ మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ప్రజల ఆదరభిమానాలు ఉంటే నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని నవ తెలంగాణకు సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.

-యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి..!

ఐక్యత ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు గతంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రకటించారు. ఇందులో భాగంగా కల్వకుర్తి ఆమనగల్లు తదితర ప్రాంతాలలో యువతతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.





'కంటివెలుగు' శిబిరం విజయవంతం : అదనపు కలెక్టర్

వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లా అధికారులు, పోలీసు శాఖ సిబ్బందికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి నట్లు జిల్లా అదనపు కలెక్టర్ డీ. వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం ఐ.డీ ఓ.సీ కార్యాలయంలో అన్నిశాఖల సిబ్బంది, పోలీసు సిబ్బందికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంలో కంటిపరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను అందజేసినట్లు తెలిపారు. ఐ.డీ.ఓ.సీ సిబ్బంది 193 మందికి, పోలీసు సిబ్బంది 123 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంబడి అదనపు ఎస్పీ షకిర్ హుస్సేన్, డీఎస్పీ ఆనంద్ రెడ్డి,డీఎంహెచ్ఓ రవిశంకర్, ఏఓ సాయినాథ్, డీపీఆర్ఓ రషీద్, వైద్య శాఖ, పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
శనివారం 28 జనవరి 2023

శుభకార్యంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యే

కొత్తకోట : కొత్తకోట మండలం అమడబాకులలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ కొత్తకోట జెడ్పీటీసీ వామన్‌గౌడ్ నూతన గృహప్రవేశంవాస్తుపూజలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పర్యటక, క్రీడా, టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కొత్తకోట మాజీ జెడ్పీటీసీ, చిన్నపిల్లల ప్రముఖ వైద్య నిపుణులు పీజే బాబు జన్మదినం సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్మన్ సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశిధర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, పామాపురం సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు
- ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ వనపర్తి : వనపర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీ టీచర్లను , హెల్పర్లను స్కీం వర్కర్లుగా ఉండే ఇతర కార్మికులను కార్మికులుగా గుర్తించాలని ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్45సమావేశం తీర్మానించిందన్నారు. ఆ తీర్మానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, అంగన్వాడీలకు కనీస వేతనం 26, 000 ఇవ్వాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు టీచర్ కు, హెల్పరకు మూడు లక్షలు ఇవ్వాలని, చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీడీపీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కు అందజేశారు. కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కవిత, వనపర్తి జిల్లా కార్యదర్శి నారాయణమ్మ , వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షురాలు జ్యోతి, ప్రాజెక్టు కార్యదర్శి సుమతి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, యూనియన్ నాయకులు భాగ్యమ్మ,అరుణ ,విజయ, సునీత, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో...

సీడీపీఓకు వినతి..

ఆత్మకూర్ : పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సీఐటీయూ అనుబంధ సంస్థ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సీడీపీఓకు అందజేశారు.రాష్ట్రంలో పనిచేసే అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిచో మార్చి 1,2,3, తేదీల్లో మూడు రోజులు రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తామని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీడీపీఓ భారతికి అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహకార్య దర్శి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 70,000 మంది అంగన్ వాడీ టీచర్లు పనిచేస్తున్నారని వారికి కనీస వేతన ఇవ్వాలని ,పెన్షన్ ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పిం చాలన్నారు. కార్యక్రమంలో ఆర్యన్ రమేష్ , నాయకులు భారతీయుడు ,మరియు అంగన్‌వాడీనాయకులు నాగేం ద్రమ్మ, ప్రభావతి ,కవిత ,రాణి ,ప్రసన్న, రేవతి పాల్గొన్నారు.



ఆత్మకూరులో...

ప్రారంభానికి ముస్తాబైన వాల్మీకి ఆలయం

- నేడు కిష్టంపల్లిలో విగ్రహ ప్రతిష్టాపన



అమరచింత : ప్రారంభోత్సవానికి ముస్తాబైన వాల్మీకి మహర్షి దేవాలయం శుక్రవారం అమరచింత మండలంలోని కిష్టంపల్లిలో శనివారం వాల్మీకిసంఘంఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో పెద్దలు సంఘం కార్యదర్శులు అందరూ ముక్కుమ్మడిగా కలిసి కట్టుగా జమ చేసిన డబ్బులతో వాల్మీకి దేవాలయాన్ని అందంగా అలంకరించి నిర్మాణం చేసి తీర్చిదిద్దారు.వాల్మీకుల కులదైవమైన దేవుణ్ణి ప్రతిష్టించడం మా జన్మ సుకృతమైందని వాల్మీకి సోదరులు పేర్కొంటున్నారు. ఆలయ ప్రారంభంతో మా ఊర్లోనే వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించి దేవాల యాన్ని నిర్మించుకోవడం గొప్ప భాగ్యమని పేర్కొన్నారు. శనివారం ఉదయం 8:56గంటలకు మహర్షి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన చేసి ఆలయాన్ని ప్రారంభిస్తారని వాల్మీకి సంఘం నాయకులు కురుమన్న, బీ రాజు, సుధాకర్ వాల్మీకి నాయకులు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

కొత్తకోట : పట్టణకేంద్రంలోని 6వ వార్డులో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. 6వార్డులో శివగార్డెన్ దగ్గర బీటీరోడ్, వినోద్ సాగర్ ఇంటి దగ్గర సీసీరోడ్, 9వార్డులో కుమ్మరి కొండన్న ఇంటి దగ్గర సీసీరోడ్,డ్రైనేజీకి భూమిపూజ చేశారు. అలాగే 14, 15 వార్డులలో సీసీరోడ్, ఒకటో వార్డ్‌లో కోట్ల హనుమాన్ టెంపుల్ దగ్గర బీటీరోడ్‌కు భూమి పూజ, శివాజీ చౌక్ నుంచి హెచ్‌పీ పెట్రోల్ బంక్ వరకు బీటీ రోడ్ రినివల్‌కు భూమిపూజ చేశారు.విశ్వేశ్వర్ పెట్రోల్ బంక్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బీటీరోడ్ రెనివల్‌కు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్,కొత్తకోట మండల పరిషత్ అధ్యక్షురాలు గుంత మౌనిక మల్లేష్, కొత్తకోట మండల సింగిల్ విండో చైర్మన్ కొట్టం వంశీధర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవ రెడ్డి, పామాపురం సింగిల్ విండో చైర్మన్ వాసుదేవ రెడ్డి, కొత్తకోట టౌన్ పార్టీ అధ్యక్షులు చింతలపల్లి బాబు రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీజడ్పీటీసీ బాబు, మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ ముదిరాజు, కౌన్సిలర్లు సంధ్యరవీందర్ రెడ్డి, పద్మ అయ్యన్న, రా మ్మోహన్ రెడ్డి, పండ్ల రాములు, కొండారెడ్డి,తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు మి షేక్, అడ్వొకేట్ శ్రీను, వసీం, వహీద్, నాయకులు సుభాష్, శ్రీనుజి, శంకర్, లాలు, పెంటన్న యాదవ్, లక్ష్మీ ప్రసన్న, నిర్మల రెడ్డి, సత్యం యాదవ్, రవి పాల్గొన్నారు.



మొక్కలకు రోజు నీరు పోయాలి : అదనపు కలెక్టర్

కొత్తకోట : మొక్కలకు రోజు నీరు పోసి సంరక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శుక్రవారం కొత్తకోట మండలంలోని నిర్వెన్, పాలెం గ్రామ పంచాయతీలలో అవెన్యూ ప్లాంటేషన్‌ను తనిఖీ చేశారు. నిర్వెన, పాలెం గ్రామాల పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీలలో నిర్వహించే కంటివెలుగు కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం నిర్వెన్ గ్రామ పంచాయతీలోని మాంబ్ మోడల్ పాఠశాలను, పాలెం గ్రామ పంచాయతీని ఆయన సందర్శించారు. పాఠశాల పనులను వేగవంతం చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఎ. ఈ, కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపాద, ఎంపీఓ రాంబాబు, ఏపీఓ రాములు, ఏఈ షబ్బీర్, నిర్వెన్ సర్పంచ్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల భవనానికి భూమిపూజ



కొత్తకోట : దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో మత్స్యకారుల కార్మిక భవనానికి ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్‌లు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త గాదం పరమేష్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వాకిటి పరుశరాములు (ట్రైలర్) ,వార్డు మెంబర్లు పరుశరాములు, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కరుణం మంజుల, మార్కెట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి , భవనం నిర్వాహకులు, బంగ్లా శీను, వాటి దేవన్న, పరుశరాములు, సంఘం పెద్దలు , నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగికి ఘన సన్మానం



కొత్తకోట : ఉత్తమ మున్సిపాలిటీ ఉద్యోగులుగా అవార్డులు పొందిన కొత్తకోట మున్సిపాలిటీ రెవెన్యూ ఆఫీసర్ రమేష్ నాయక్, హరితహారం పర్యవేక్షుడు కురువయ్యలను కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎన్ జే బోయెజ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్ల బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్, స్వాతి గార్మెంట్స్ రాజా వర్ధన్ రెడ్డి, జి నాగిరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ కురుమూర్తి పాల్గొన్నారు.

మన ఊరు - మనబడి పనులను పూర్తి చేయాలి

వీపనగండ్ల : మన ఊరు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలని మండలస్పెషల్ అధికారి సుధాకర్‌రెడ్డి సూచించారు. మండ లంలోని సంగినేనిపల్లిలో మన ఊరు మనబడి పనులను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు చివరి దశలో ఉన్నాయని త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అదేవిధంగా గ్రామంలో నర్సరీని పరిశీలించారు. నర్సరీలో లక్ష్యానికి అనుగుణ మొక్కలను పెంచాలని, ఎండిపోకుండా తరచూ నీరు పోస్తూ ఉండాలని సూచించారు. అలాగే మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీవో కదిరలప్ప పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ ఆర్ మౌలాలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేశ్వర్ , ఉపాధ్యాయులు, మండలవైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ పంచాయతీ కార్యదర్శి రాజునాయక్, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



నిందితులపై చర్యలు తీసుకోవాలి : కేవీపీఎస్

ఆత్మకూరు : వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో గురువారం కాలువ నిర్మాణ పని విషయంలో దళితులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వామపక్షాలు పేర్కొన్నాయి . ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కుల వివక్షత పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ మాట్లాడుతూ.. మండలంలోని పినంచర్లలో ఒక కాలువ నిర్మాణ నిమిత్తం గ్రామంలోని నీళ్ల అన్ని కూడా దళిత వాడ గుండా వెళ్లాలని చేసే ప్రయత్నాన్ని దళితులు అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో గ్రామ సర్పంచ్ భర్త, కొంతమంది కలిసి దళితులపై మూకుమ్మడిగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ముందుగా పతకం ప్రకారం దాడి చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. గ్రామంలో పోలీస్ పికెటింగ్ నిర్వహించి, దళితులకు రక్షణ కల్పించాలన్నారు, నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళనల కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. వెంకట రాములు మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం జీవోఎంఎస్ 105 ప్రకారం వారానికి ఒక గ్రామంలో అంటరానితనంపై ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఇట్టి దాడిపై అధికార యంత్రాంగం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికార పక్షానికివత్తాసు పలుకుతున్నట్లు కనిపిస్తున్నదన్నారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్పందించాలని కోరారు. ఇదే సందర్భంలో సీపీఎం నాయకులు మహమ్మద్, సీపీఐ జిల్లా నాయకులు విజయరాములు మాట్లాడుతూ దళితుల పక్షాన సీపీఐ పోరాడుతున్నదని, దాడి చేసిన వారిని శిక్షించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఎస్పీ ఉమ్మడి జిల్లా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ఎంఎల్ నాయకులు రాజన్న మాట్లాడుతూ.. పోలీసులు నిర్లక్ష్యం వీడి నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్, ఎమ్మార్పీఎస్ , బీఎస్పీ, ప్రజాపంథా నాయకులు రాజన్న ,రాజు ,వెంకటన్న, అబ్రహం ,రాబర్ట్ ,మోస ,సత్యం పాల్గొన్నారు.



పీఎఫ్‌లో తప్పులను సరిచేయాలని వినతి



ఆత్మకూరు : తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో నిధి ఆప్కా నికాత్ అదాలత్ సందర్భంగా బీడీ కార్మికులపీఎఫ్‌లో ఉన్న తప్పులను సరిచేయాలని వన పర్తి మునిసిపల్ ఆఫీసులోని పీఎఫ్ రాష్ట్ర అధికారి శ్రీనివాస్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం శ్రీనివాస్‌కు ఇవ్వడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు . ఇంతటితో ఈ సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో పీఎఫ్ రాష్ట్ర కమిషన్ కార్యాలయం ముట్టడించడానికి కార్మికులంతా సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏ. సామెల్, జిల్లా నాయకులు సాంసన్, వారన్న ,సామెల్, తిరుపతమ్మ ,నరసమ్మ, రామేశ్వరమ్మ , మహిమదాబేగం, నజీర బేగం,సులోచన, సుశీల, వెంకటేష్ ,మధుగౌడ్, నరసింహులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల సాధనకు ఉద్యమించాలి

- రాష్ట్ర సహాయ కార్యదర్శి సీ. రాజు



అమరచింత : భవన నిర్మాణ కార్మికుల సమస్యల సాధన కోసం ఉద్యమించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సీ రాజు అన్నారు. శుక్రవారం అమరచింత మండలం లోని మస్తిపూర్‌లో ఫిబ్రవరి 1న చలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికు లందరికీ ఉచితంగా మోటార్ సైకిల్ ఇవ్వాలని, ప్రమాదానికి పది లక్షల ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ రూ. 6000ల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సొంత స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించు కునేందుకు రూ.ఐదు లక్షలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన కార్మిక సంఘాలు,మన్యం, హెచ్ కురుమన్న,నాయకులు శీను, నాగరాజు ,మనోహర్, వెంకటేష్, గ్రామాధ్యక్షులు కురుమన్న, ఉపాధ్యక్షులు దేవన్న పాల్గొన్నారు.



'యోగ విశిష్టతను చాటి చెప్పాలి'

కొత్తకోట : యోగ విశిష్టత అందరికి చాటి చెప్పడమే నా బాధ్యత అని అంతర్జాతీయ యోగా మాస్టర్ శ్రీ కృష్ణ మాస్టర్ అన్నారు. 16 అక్టోబర్ 2022న కర్ణాటకలోని మైసూర్ నందు ప్రారంభించిన పాదయాత్ర గురువారం రాత్రి కొత్తకోట పట్టణానికి చేరుకోగ వీరికి స్థానిక హిందూ వాహిని, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికి వసతిని ఏర్పాటు చేశారు. శుక్రవారం యోగ మాస్టర్ కృష్ణ చత్రపతి శివాజీ వాకింగ్ గ్రూపు యువకులను కలిసి యోగ ట్రిక్స్ నేర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు యోగాసనాలు,ప్రాణాయామం అదేవిధంగా పర్యావరణం ఏ విధంగా కాపాడుకోవాలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మారుమూల గ్రామాలలోని పాఠశాలలకు వెళ్లివిద్యార్థులకు పర్యావరణం, యోగాపై సెమినార్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధాన అధ్యాపకురాలు, అధ్యాపక బృందం, హిందూ వాహిని, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఐటీయూ ధర్నా



వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు హామీ ఇచ్చిన ప్రకారంగా మోటార్ సైకిళ్లను పంపిణీ చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జీ మదన్, బొబ్బిలి నిక్సన్ మాట్లాడారు.పెండింగ్లో ఉన్న నష్ట పరిహారం నిధులను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డీ కురుమయ్య, కే వెంకటయ్య, ఓంకార్, శ్రీనివాసులు, వసంత్, నరేందర్, వెంకటన్న, రాములు, పుల్లయ్య, రాబర్ట్, గోవిందు,రాములుయాదవ్,స్వామి, కృష్ణయ్య,బాలరాజు, మన్యం పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

నవతెలంగాణ - వనపర్తి : రాష్ట్రంలో మిషన్ భగీరథ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ వనపర్తి జిల్లా సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ, ఏఐటీ యూసీ, ఐఎఫ్‌టీయూ సంఘాల నాయకులు జేఏసీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోస, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఐఎస్‌టీయూ నాయకులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జేఏసీగా జనవరి 31న మిషన్ భగీరథ కార్మికుల వనపర్తిజిల్లా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఫిబ్రవరి 6న హైద రాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ధర్నాలో మిషన్ భగీరథ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, సీఐటీయూ ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, ఐఎఫ్ టీయూ నాయకులు సామెల్, సీనాయకులు రఘు పాల్గొన్నారు.



పూరిగుడిసె దగ్ధం : రూ. లక్ష ఆస్తి నష్టం



పాన్‌గల్ : పూరిగుడిసె దగ్ధమై రూ. లక్ష రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిన సంఘటన పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో శుక్రవారం చోటుచేసుకున్నది. మండలంలోని తెల్లంరాళ్లపల్లి తండాకు చెందిన నిరుపేద కుటుంబం,దివ్యాంగుడు శ్రీని వా సులు, చిలికి, చెందిన పూరిగుడిసెకు ఆకస్మికంగా నిప్పంటుకొని గుడిసె దగ్ధమైనట్లు ఆ గ్రామ సర్పంచ్ శాంతమ్మ తెలిపారు. ఈ సంఘటనపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ ఫిర్యాదు మేరకు పాన్‌గల్ ఆర్ఐ తిరుపతయ్య తండాకు చేరుకొని దగ్ధమైన పూరిగుడిసెను పంచనామ నిర్వహించారు.రెండు క్వింటాల బియ్యం,దుస్తులు వంట సామాగ్రి,అంత కలిసిలక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగి నట్లు పేర్కొన్నారు. ఆస్తినష్టంపై ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపుతామని ఆర్ఐ వివరించారు. బాధిత కుటుంబాన్ని ఆర్థిక పరం గా ఆదుకోవాలని సర్పంచ్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఏం బాల్య నాయక్‌లు కోరారు.కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భాస్కర్, దూరన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ - వనపర్తి : రాష్ట్ర రైతాంగానికి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలని అమలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తానని చెప్పి, నాలుగు సంవత్సరాలు అయినా నేటి వరకు రుణమాఫీ అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు బ్యాంకు అప్పు రెన్యువల్ చేసుకోక వడ్డీలు పెరుగుతున్నాయన్నారు. బ్యాంకు వారు అప్పు ఇవ్వకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టుగా ప్రైవేటు వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలు కట్టలేక పంటలకు పెట్టిన పెట్టుబడి గిట్టుబాటు ధర రాక రైతు పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని వాపోయారు. ఇప్పటికైనా ఫిబ్రవరి మూడో 3న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు తక్షణమే లక్ష వడ్డీతోసహా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పానగల్ : మండలంలోని తెల్ల రాళ్లపల్లి గ్రామానికి చెందిన దళిత చిన్న కురుమయ్య ఆకస్మికంగా మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో తెల్లరాళ్లపల్లి లిటిల్ స్టార్‌పాఠశాల బృందం నుంచి రూ. 10వేల ఆర్థికసాయం చిన్న కురుమయ్య భార్య పద్మమ్మ కుటుంబానికి లిటిల్ స్టార్ ప్రిన్సిపాల్ శేఖర్‌యాదవ్ కరస్పాండెంట్, ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న దళిత చిన్న కురుమయ్యది నిరుపేద కుటుంబం ఆయనకి ముగ్గురు కుమారులు ఉన్నారు. అందులో ఇద్దరు వికలాంగులు కావడంతో నిరుపేద కుటుంబం ఆదుకోవాలి లక్ష్యంతో తమ పాఠశాల పదివేలు అందించి వారి పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తామని వివరించారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పాఠశాల బృందం ప్రభుత్వాన్ని కోరారు.

సంఘాలను బలోపేతం చేయాలి

నవ తెలంగాణ- వనపర్తి సంఘాలు బలోపేతం కావాలంటే సమావేశాల నిర్వహణ తప్పనిసరిగా చేపట్టాలని కోరుతూ గోపాల్పేట మండల మహిళా సమాఖ్య ఏపీఎంకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కే ప్రభు స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్యాంసుందర్‌రెడ్డిలు మాట్లాడుతూ గత కొంతకాలం నుంచి ఈ సమావేశాలు నిర్వహించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘాలు రానురాను కనుమరుగైపోతున్నాయని చెప్పారు. ఇలా సంఘాలను నిర్వీర్యం చేయకుండా, బలోపేతం చేయాలని, కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. పై విషయాలపై ఏపీఎం సానుకూలంగా స్పందించి ఎక్కడ ఏ లోపాలు జరిగాయి ఏ పొరపాట్లు జరిగాయో గమనించి త్వరలో సంఘాలను ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారన్నారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సభ్యులు కృష్ణవేణి, రాములమ్మ, విజయ్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లమ్మ మండల వికలాంగులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

పెబ్బేరు : మండలంలోని చిన్న గుమ్మడం తండాకు చెందిన మూడవత్ లోక్యానాయక్ అనారోగ్య రీత్యా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి బాధితుడి ఇంటికి వెళ్లి లౌక్య నాయక్ భౌతికదేహంపై పూల మాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలో 12వ వార్డు లో నేష భాస్కర్ కోడలు గుండెపోటుతో మృతి చెంది న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయ వర్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కారపాకుల వెంకట్రాములు, టీ సత్యనారయణ రణధీర్ రెడ్డి, బుర్రమెని రాములు యాదవ్, మైనారిటీ ప్రెసిడెంట్ జాంగిర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, దిలీప్ యాదవ్, రాజు నాయక్, మల్లయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..



ఊరుకొండ : మండలంలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సాలు వారంరోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అర్చనలు, అభిషేకాలు, సత్య నారాయణ స్వామి వ్రతాలతో పాటు.. స్వామివారికి రాత్రి పల్లకిసేవ, భజన మండలి ఆధ్వర్యంలో భజనలు కీర్తనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నాగర్‌కర్నూలు



3

శనివారం 28 జనవరి 2023

బీఆర్‌ఎస్‌లోచేరిన 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు



అచ్చంపేట రూరల్: నడిరపల్లి గ్రామానికి చెందిన దాదాపు 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీని వీడి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో శుక్రవారం చేరారు. వారిని ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించి పార్టీకండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో తమకు తగిన గౌరవం దక్కలేదని, దేశంలో దాదాపు కాంగ్రెస్ అంతరించి పోతున్న తరణంలో శిథిలావస్థలో ఉన్న కాంగ్రెస్‌తో ఎలాంటి అభివృద్ధి జరగదని తెలుసుకొని, బంగారు తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలతో తాము లబ్ది పొందడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యలపై, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వెంటే తాముఉంటూ బీఆర్‌ఎస్‌కోసం పనిచేస్తామని వారు తెలిపారు. పార్టీలోచేరిన వారిలో పదిర అంతయ్య, పదిర జంగయ్య, రాములు, పర్వతాలు, ఎండీ శకీల్, మహేష్, సాయికుమార్ ముఖ్యకార్యకర్తలతో పాటు యువకులు, పెద్దలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

శివకుమార్‌కు ఉత్తమ సేవా అవార్డు

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలో గత పది సంవత్సరాలుగా స్వామి వివేకానంద సేవా బృందం పేరుతో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిం చినందుకుగాను పట్టణానికి చెందిన శివకుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. భారత ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ద్వారా ఈ సేవా పుర స్కారం అందించనున్నారు. కలెక్టర్ చేతుల మీదుగా రూ.25 వేల నగదుతోపాటు అవార్డు అందుకోనున్నట్లు శివకుమార్ తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా..



నవతెలంగాణ -బిజినేపల్లి

మండలంలోని పాలెం జెడ్పీ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై తరగతి గదులలో బోధనను స్వయంగా పరిశీలించి వారికి అభినందించారు. కార్యక్రమంలో కలెక్టర్‌గా సందీప్‌రెడ్డి, ఆర్డీవోగా సంధ్య, డీఈవోగా వర్ష, విద్యాశాఖమంత్రిగా స్పందన, నేటి ప్రధానోపాధ్యాయులుగా సాయికుమార్ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులను ఎంఈవో భాస్కర్‌రెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చంద్రమోహన్‌రెడ్డి, సుదర్శన్, కాజా రాఘవేందర్ అభినందించారు.

తాడూరు: మండల పరిధిలోని అల్లాపూర్ యూపీఎస్‌లో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధన చేశారు. హెచ్ఎంగా వైష్ణవి, ఎంవోగా సాయి శరత్‌తోపాట 15మంది విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠంశాలను బోధించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్‌సాగర్, ఆసియా సుల్తానా, పాఠశాల హెచ్ఎంసీ చైర్మన్, లక్ష్మయ్యలతోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం పరిశీలన

నవతెలంగాణ -బిజినేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని లట్టుపల్లి రైతువేదికలోని కంటివెలుగు శిబిరాన్ని జిల్లా క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ డి.పవన్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోగికి కంటి వెలుగులో కంటిపరీక్షలు నిర్వహించి అందులో ప్రత్యేక అవసరాలు ఉన్నవారిని గుర్తించి చికిత్సలు అందించేవిధంగా సూచించాలన్నారు. దగ్గర చూపుల్లో దృష్టిలోపం ఉన్నవారికి అందుబాటులోని సరైన అద్దాలను వెంటనే అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తేజస్విని, ఆరోగ్య విస్తీర్ణ అధికారి పోలశ్రీధర్, పరవేక్షకురాలు సరళ, ఆరోగ్యకార్యకర్తలు టి.యాదగిరి, జ్యోతి, జకీయా బేగం, సుమిత్ర, దివ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సోలార్ ఫెన్సింగ్ పంపిణీ



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

రైతుల పొలాల్లో జరిగిన పంటనష్టాన్ని రైతులకు మధ్య వివాదాన్ని సోలార్ ఫెన్సింగ్‌లను పంపిణీ చేస్తున్నామని అమ్రాబాద్ డీఎఫ్‌వో విశాల్ ఒకప్రకటనలో తెలిపారు. రైతులపొలాలలో అడివి పందులు బెడద తగ్గించాలనే ధృకృథంతో జిల్లా అటవీశాఖ అధికారి ఆదేశాలమేరకు ఫైలెట్ ప్రాజెక్ట్ కింద తుర్కపల్లిలో రైతుఎనుబోతుల నారాయణకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సోలార్ పెన్సింగ్ విజయవంతమైతే రైతులకు అటివి జంతువులతో కలిగే పంటనష్టాన్ని నివారించేందుకు సోలార్ పరికరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ ఫారెస్టరెంజ్ ఆఫీసర్ ప్రభాకర్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు రోగ నిరోధక టీకాలు

నవతెలంగాణ -తాడూరు

మండలంలోని శుక్రవారం పశువులు, గేదెలకు ముందస్తు రోగనిరోధక టీకాలను వేశారు. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ.. ఎలాంటి రోగాలు రాకుండా రోగాలు రాకుండా టీకాలు వేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే పశువులు, గేదెలకు గర్భస్థ వ్యాధులు రాకుండా నివారించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

నిత్యావసర సరకులు, వంటపాత్రల పంపిణీ



నవతెలంగాణ- అచ్చంపేట

నల్లమలలో జెండా పండుగ పురస్కరించుకొని మల్లాపూర్ చెంచుపెంటలో శుక్రవారం హైదరాబా ద్ కు చెందిన విద్యుత్ ఉద్యోగులు లయన్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి వారి మిత్రులు చెంచుకుటుంబాలకు నిత్యావసర సరకులు, వంట పాత్రలు పంపిణీ చేశారు. దాదాపు నాలుగు లక్షల రూపాయల విలువైన వంట పాత్రలు, నెలసరిపడా వంటసరుకులు, బిందెలు ప్రతి కుటుంబానికి రూ. 4వేల విలువైన వస్తువులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మన్ననుర్ అమ్రాబాద్ ఎస్సై వీరబాబు, సినియర్ జర్నలిస్టు బాలకృష్ణ ఉన్నారు.

అభయుడి ఆలయంలో మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

- నూతన దుకాణాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి

నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మాజీమంత్రి చిత్తరంజన్ దాస్ స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరుకొండ బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ దాబా షాప్ జ్యూస్ పాయింట్ దుకాణాన్ని మాజీ మంత్రి, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిత్తరంజన్ దాస్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ లు ముఖ్య అతిధులుగా హాజరై ముచ్చర్ల పల్లి పయ్యావుల శ్రీకాంత్ యాదవ్ నూతన దుకాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీ వెంకట బాల రామయ్య పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య, రాఘవేందర్, శ్రీరాములు, లక్ష్మణ్, విజేందర్, జంగయ్య, కళావతి, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు

నవతెలంగాణ -కల్వకుర్తి

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీ ఉద్యోగులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న దాదాపు 70 వేల మంది ఉద్యోగులకు కనీస వేతనాల చట్టం అమలు కావడం లేదని ఈపీఎఫ్ లాంటి సౌకర్యాలు అందడం లేదని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, ప్రాజెక్ట్ డివిజన్ అధ్యక్షురాలు జయమ్మ, పుష్పలీల, శోభన తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -అచ్చంపేట

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.పార్వతమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రాజెక్ట్ ఆఫీస్‌లో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులు 70వేల మంది పనిచేస్తున్నారని, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. గత 40సంవత్సరాలుగా ఐసీడీఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. వీరికి కనీసవేతనం, పింఛన్, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, లేదని, ఏలాంటి సౌకర్యాలు లెవన్నారు. తమిళనాడు, పాండిచ్చేరికర్నాటక, కేరళ, రాష్ట్రాలలో అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పింఛన్ సౌకర్యం, పండుగ బోనస్‌లు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2017 వ సంవత్సరం నుంచి టీఏడీఏలు, ఇంక్రిమెంట్లు, ఇన్చార్జ్ అలవెన్సులు, ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 1, 2, 3 తేదీలలో జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను అంగన్వాడీ ఉద్యోగులు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు విమలమ్మ, పద్మ, సరోజ, రాజమ్మ, పార్వతమ్మ, లక్ష్మి, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శిశుసంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న 70వేల మంది అంగన్వాడీలకు పింఛన్ సౌకర్యం కనీసవేతనం రూ.26వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడీ టీచర్స్అండ్‌హెల్పర్స్ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు జిల్లాకేంద్రంలోని పీడీ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం సీడీపీవో సంగీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. అంగన్ వాడీలకు కనీవేతనం, పింఛన్, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2018లో కేంద్రం పెంచిన రూ. 1500 వేతనాన్ని ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదని, వెంటే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి



కల్వకుర్తిలో..

పొదిల రామయ్య, కో-శాధికారి గుంపల్లి అశోక్, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రజియా, సుచిత్ర, అలివేల, కృష్ణమ్మ, భాగ్యమ్మ అరుణ, కృష్ణవేణి, రేణుక, అక్బర్, ప్రభావతమ్మ, వెంకటమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ- కొల్లాపూర్

పర్మినెంట్ చేస్తూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డి ఈశ్వర్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో సమావేశమై ర్యాలీగా వెళ్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ధర్నా చేశారు. అనంతరం సీడీపీవో వెంకటరమణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. అంగన్వాడీలు గత 40సంవత్సరాల నుంచి ఐసీడీఎస్‌లో చిన్నారులకు పనిచేస్తూ పేదప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. వీరికి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్రం పెంచిన వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, జిల్లా నాయకురా లు నీరజ, లక్ష్మి, అలివేల, వెంకటమ్మ, లక్ష్మి, వరలక్ష్మి, పద్మ, హుస్సేన్‌అమ్మ, శోభారాణి, భాగ్యలక్ష్మి, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బల్మూరు

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రాజెక్టు సీడీపీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శాంతమ్మ మాట్లాడారు.. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం, హెల్త్‌కార్డులు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్‌బెనిఫిట్స్, టీచర్లకు రూ. 5 లక్షలు, ఆయాలకు రూ. 3లక్షలు ఇవ్వాలని అన్నారు. 1972 చట్టంప్రకారం సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం వీటిని అమలు చేయడం లేదన్నారు. ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. మార్చి 1,2,3 తేదీలలో జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బల్మూరు, లింగాల మండలాలో పనిచేస్తున్న అంగన్వాడీఉద్యోగులు, ఆయాలు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో..



అచ్చంపేటలో..



కందనూలులో..



బల్మూరులో..

భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు ఇవ్వాలి



కల్వకుర్తి టౌన్‌లో..



కందనూలో..

- కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో గత బడ్జెట్లో నిధులు కేటాయించినప్పటికీ ఇప్పటికీ ఈ పథకాన్ని అమలు చేయలేదని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. కార్మికులకు వెంటనే మోటార్ సైకిల్ ఇవ్వాలని కార్మిక శాఖ సహాయ కమిషనర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష మంది భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. ఈ పథకాన్ని వెంటనే ఇంప్లిమెండేషన్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాల మల్లయ్య, ప్రభాకర్ రెడ్డి, రాజు, కిషోర్, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో కార్మిక శాఖ మంత్రి ప్రకటించిన విధంగా భవన నిర్మాణ కార్మికులందరికీ మోటార్ల సైకిల్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాముడు అన్నారు. శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న 54 వేల నష్టపరిహారాల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ శ్రామ్ కార్డులు కార్మికులందరికీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అశోక్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, సత్యం, లక్ష్మీనారాయణ, కేశవులు, శ్రీనివాస్, రఘు, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ రాక

నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని శ్రీ పబ్బతి అభయాంజనేయ స్వామి ముగింపు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ స్వామివారిని దర్శించుకునేందుకు వస్తున్నట్లు మాధారం సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఊర్కొండ గేట్ నుంచి ఆలయం వరకు బైకు ర్యాలీ ఉంటుందని.. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని కోరారు.

నేడు వెంకన్న రథోత్సవం



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెంలో శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు, వేదఅర్చక బ్రాహ్మణులచే శనివారం ప్రాతకాల పూజలు నిత్యారాధన ప్రబంధ పారాయణం, హెూమం, ప్రత్యేక పూజలను వేదమంత్రాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి పల్లకి సేవ సాయంత్రం ఆలయ మాడవీధుల గుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అదేవిధంగా శ్రీరామ నాటకం మండలిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

ఎస్సైరాముకు ఉత్తమ ఎస్సైగా ప్రశంసా పత్రం

పెద్దకొత్తపల్లి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రభుత్వం ఇచ్చే పురస్కారాలలో పెద్దకొత్తపల్లి ఎస్సై రాము ఉత్తమ ఎస్సైగా ప్రశంసా పత్రం రావడం హర్షించాల్సిన విషయమని హర్షన్న యువ సేన తాలూకా నాయకులు రవినాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఎస్సైగా ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ ఉదయ్ కుమార్, ప్రభుత్వ విప్పు గువ్వల బాలరాజు గణతంత్ర దినోత్సవం రోజు అందజేశారు.

సబ్‌స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

అచ్చంపేట: మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామం అక్కారంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాల రాజు 33/11 సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.. ప్రభుత్వం రైతుల కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అందులో భాగంగానే రైతుబంధు, రైతుబీమా పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తూ... వ్యవసాయం సాగును ప్రోత్సహిస్తుంద న్నారు. ఏజెన్సీ గ్రామాలకు ఈ 33/11 సబ్ స్టేషన్ ఏంగానొ ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మన్ శాంతాకుమారి, రైతుబంధు అధ్యక్షుడు మనోహర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ ఎస్సీ, డీఈ, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతుల దరఖాస్తులన్నీ ఆన్‌లైన్‌లోనే..



డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని శుక్రవారం నుంచి టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభమైయ్యాయని డీఈవో గోవిందరాజులు శుక్రవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ సారథ్యంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. క్యాడర్ల వారీగా ఖాళీల వివరాలను ఆయన వెల్లడించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ స్థానిక సంస్థల గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ఖాళీలు 60, ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన వారు ఖాళీలు 29, ప్రభుత్వ స్థానిక సంస్థల స్కూల్‌అసిస్టెంట్ బయోసైన్స్ ఖాళీలు 54, వారి ఖాళీలు19, స్కూల్‌అసిస్టెంట్ మ్యాథ్స్ ఖాళీలు 18, వారి ఖాళీలు 39, స్కూల్‌అసిస్టెంట్ ఫిజికల్‌సైన్స్ ఖాళీలు 15, వా రి ఖాళీలు 16, స్కూల్‌అసిస్టెంట్ సోషల్‌ఖాళీలు 75, వారి ఖాళీలు 19, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ ఖాళీలు 23, ఖాళీ లు 18, స్కూల్‌అసిస్టెంట్ తెలుగు ఖాళీలు 16, ఖా ళీలు 21, స్కూల్ అసిస్టెంట్ హిందీఖాళీలు 13, వారి ఖాళీలు 7, ఎస్ఎ పీడీలు ఖాళీలు 4, ఖాళీలు1, ఎస్జీటీల ఖాళీలు 193, వారి ఖాళీలు 544, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల ఖాళీలు68, ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన వారిఖాళీలు 12, ఉర్దూ మీడియం ప్రభుత్వపరిధిలో ఖాళీలు7, ఉర్దూమీడియం స్థానిక సంస్థల్లో ఖాళీలు20, ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన వారి ఖాళీలు 11 ఉన్నాయని డీఈవో గోవిందరాజులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని 825 పాఠశాలలు ఉన్నాయని, విద్యార్థుల సంఖ్యలేని 30పాఠశాలల్లో ఉన్న 34ఖాళీలను వెల్లడించడం లేదని తెలిపారు. ఉపాధ్యాయుల స్పౌజ్‌కేటగిరీ బదిలీలకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. టీచర్ దంపతులను ఒకేచోటుకు బదిలీచేస్తూ 26మంది నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం జీవో 5ను ఈ నెల 25న జారీ చేసిందన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధానోపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎనిమిది సంవత్సరాలు పాఠశాలలో సర్వీస్ పూర్తిచేసిన ఉపాధ్యాయులందరికీ బదిలీలు చేపట్టనున్నట్లు తెలిపారు. వెబ్‌కౌన్సెలింగ్ ద్వారానే బదిలీలు, పదోన్నతులు జరగనున్నాయన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లాలోని అన్ని కేటగిరీ ఖాళీలు, ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి అర్హులైన స్కూల్ అసిస్టెంట్స్ సీనియారిటీ జాబితాలు deonagrkurnool.weebly.com వెబ్సైట్లో ఉంచనున్నట్లు డీఈవో ప్రకటించారు. 28నుంచి 30వరకు బదిలీల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల హార్డ్ కాపీలను ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత టీచర్లు సంబంధిత ఎంఈవోలకు, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉపాధ్యాయులు సంబంధిత కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులకు, హైస్కూల్ హెచ్ఎంలు డీఈవోకు ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 2లోపు సమర్పించా లన్నా రు. ఫిబ్రవరి 3 నుంచి 6 వరకు దరఖాస్తుల హార్డ్ కాపీ లను సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, డీఈవో కార్యాలయంలో సమర్పణ, పరిశీలన, ఆన్‌లైన్‌లో ఆమోదం జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 7న డీఈవో, ఆర్జేడీ వెబ్‌సైట్లలో బదిలీలు, పదోన్నతుల కోసం సీనియారిటీ జాబితా ప్రకటిస్తారన్నారు. ఫిబ్రవరి 8నుంచి 10వరకు సీనియారిటీ జాబితాపై మూడు రోజులు అభ్యంతరాలను ఆన్లైన్లో స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. ఫిబ్రవరి 11, 12 తేదీల్లో తుది సీనియారిటీ జాబితాల ప్రకటన, ప్రధానో పాధ్యాయుల బదిలీలకు వెబ్ ఆప్షన్ల నమోదు ఉంటుందన్నారు. ఫిబ్రవరి 13న మల్టీ జోనల్ స్థాయిలో, ప్రధానోపాధ్యాయుల వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్, పునః పరిశీలన చేపడతారని, ఫిబ్రవరి 14న ఆర్జేడీలు ప్రధానో పాధ్యాయుల బదిలీ ఉత్తర్వులు విడుదల చేస్తారన్నారు. ఫిబ్రవరి 15న హెచ్ఎంల బదిలీల అనంతరం మిగిలిన ఖాళీలను ప్రకటిస్తారని తెలిపారు. ఫిబ్రవరి 16 నుంచి 18 వరకు అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లకు.. ప్రభుత్వ, జిల్లా పరిషత్ యాజమాన్య పాఠశాలల హెచ్ఎంల పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహిస్తారన్నారు. ఫిబ్రవరి 19, 20 తేదీల్లో సబ్జెక్టుల వారీగాస్కూల్ అసిస్టెంట్ల ఖాళీల ప్రకటన, బదిలీ ఆప్షన్స్ నమోదు ఉంటుందన్నారు. ఫిబ్రవరి 21న ఆప్షన్ల సవరణ, పునఃపరిశీలనకు అవకాశం కల్పించి ఫిబ్రవరి 22, 23 తేదీల్లో స్కూల్ అసిస్టెంట్ల బదిలీకి డీఈవోలు ఉత్తర్వులు విడుదల చేస్తారన్నారు. ఫిబ్రవరి 24న స్కూల్ అసిస్టెంట్స్ బదిలీల అనంతరం ఏర్పడిన ఖాళీలను ప్రకటిస్తామని అన్నారు. ఫిబ్రవరి 25 నుంచి 27 తేదీల్లో ఎస్?జీటీ తత్సమాన కేటగిరీ ఉపాధ్యాయులకు ఆన్లైన్ కౌన్సెలింగ్ ద్వారా స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతులు కల్పిస్తారు. ఫిబ్రవరి 28, మార్చి 1, 2 తేదీల్లో ఎస్జీటీ తత్సమాన పోస్టులఖాళీలు ప్రకటించి వెబ్ ఆప్షన్లు నమోదుచేస్తారన్నారు. మార్చి 3న ఆప్షన్ల సవరణ, పునఃపరిశీలనకు అవకాశం కల్పించి.. మార్చి 4న ఎస్జీటీ తత్సమాన కేటగిరీ ఉపాధ్యాయులకు బదిలీ ఉత్తర్వులు విడుదల చేస్తారు. మార్చి 5నుంచి 19 వరకు డీఈవో ఇచ్చిన బదిలీ ఉత్తర్వులపై అప్పీళ్లు, అభ్యంతరాలను ఆర్జేడీకి, ఆర్జేడీ ఉత్తర్వులపై అభ్యంతరాలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు పంపాలి. దరఖాస్తు అందిన 15 రోజుల్లో సంబంధిత అధికారులు వాటిని పరిష్కరిస్తారన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో కలెక్టర్ సారథ్యంలో బదిలీలు, పదోన్నతులు, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డీఈవో తెలిపారు. నిబంధనల ప్రకారం నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న దంపతులు, ఎనిమిది సంవత్సరాలు పూర్తయినట్లయితే దంపతుల్లో ఒకరు మాత్రమే స్పౌజ్ వినియోగించుకునేందుకు అర్హులు అని, గతంలో ఎనిమిది సంవత్సరాల లోపల స్పౌజ్ వినియోగించినట్లయితే మళ్లీ వినియోగించుటకు వీలు లేదని ఆయన స్పష్టం చేశారు.

ఆయాలను దర్శించుకున్న ఎస్పీ



నవతెలంగాణ- అలంపూర్
జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శుక్రవారం జోగు లంబ గద్వాల జిల్లా ఎస్పీ సృజన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహ ణాధికారి పురేందర్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ట్రాఫిక్ ఎస్సై



ధరూరు : జిల్లా కేంద్రంలోని శుక్రవారం వాహనాదారులకు ట్రాఫిక్‌నిబంధనలుపై ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ అవగాహనకల్పించారు. పట్టణ కేంద్రంలోని గాంధీచౌక్‌పరిధిలో పెండింగ్ చలాన్‌లు, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాష్‌డ్రైవింగ్ చేస్తున్న వాహనాదారులపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. మూడు లేదా అంతకన్నా ఎక్కువగా చలాన్‌లు ఉన్న వాహనాలను ఆపి చలానాలు క్లియర్ చేసిన తర్వాత వాహనాలను పంపిస్తున్నారు. పెండింగ్ చలాన్‌లు చెల్లించని వాహనాలను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. తమ వాహనంపై పెండింగ్ చలాన్‌లు ఉంటే మీ సేవ, నెట్ బ్యాంకింగ్, పేటియం ద్వారా చెల్లించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్‌భాస్కర్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్ చేయొద్దని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రులకు తమపిల్లలు మైనర్లు అయితే వాహనాలు ఇవ్వద్దొని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహిస్తే వారిపై చర్యలతోపాటు జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్, శివకుమార్, రామకృష్ణ, కృష్ణ నాయుడు, గోపాల్ పాల్గొన్నారు.

కాన్పుల సంఖ్య పెంచాలి: జిల్లా వైద్యాధికారి



నవ తెలంగాణ -ఊట్కూర్
ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాం మనోహర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాస్పత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని వైద్యసిబ్బందికి సూచించారు. అలాగే గ్రామపంచాయతీ భవనంలో జరిగే కంటివెలుగు శిబిరాన్ని తనిఖీచేశారు. రోజుకు ఎంతమందికి కంటిపరీక్షలు చేస్తున్నారు తదితర వివరాలను కంటివెలుగు శిబిరం వైద్య సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి సుబ్బారెడ్డి, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగ అవకాశాలు

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్
ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో శాశ్వత ప్రాతిపదికగా నిర్వహించనున్న మెడకల్ ట్రేడ్ ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీకి ఆసక్తి కలిగిన నిరుద్యోగులు హాజరు కావాలని వింగ్ కమాండర్ సజ్జ శ్రీ చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దక్షిణ భారతదేశ రాష్ట్రాల నుండి మాత్రమే రిక్రూట్మెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పురుషులకు మాత్రమే ఈ యొక్క పోస్టులు వర్తిస్తాయన్నారు. ఎంపికైనా వారికి మంచి జీతంతో పాటు పెన్షన్ సౌకర్యం శాశ్వత ఉద్యోగం ఉంటుందని తెలిపారు. విద్యార్హతలు ఇంటర్మీడియట్‌లో బయాలజీ సబ్జెక్టుతో ఉత్తీర్ణులైన వారు (బైపీసీ) లేదా డిప్లమా ఇన్ ఫార్మసీ లేదా బీఎస్సీనర్సింగ్ చేసిన వారు అర్హులని తెలిపారు. వివరాకు 9345377868 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

అధికారులను సన్మానించిన ఎంపీపీ

నవతెలంగాణ -ధరూర్
74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గౌరవ కలెక్టర్ చేతులమీదుగా జిల్లా స్థాయిలో ఉత్తమ సేవందించినందుకు ప్రశంసపత్రాలు అందుకున్న మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ జబ్బార్‌కు, మండల సీనియర్ అసిస్టెంట్ ఆనంద్‌కు ఎంపీపీ నజుమున్నిసబేగం శుభాకాంక్షలు తెలియజేస్తూ, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీదౌలన్న, మండల నాయకులు, జాకీర్, రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు, బీసీ సెల్ కన్వీనర్ శ్రీను, మండల మైనార్టీ అధ్యక్షుడు ఉమర్, రాముడు, సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

బాలికపై అత్యాచార యత్నం

- యువకుడిపై కేసు నమోదు

నవ తెలంగాణ -నర్వ
మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేసిన ఘటన శుక్రవారం మండల పరిధిలోని ఓ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో గతరెండు సంవత్సరాలనుంచి ధన్వాడ మండలం ఎమ్మినోస్‌పల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ నబీ ఆర్‌ఎంపీ డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. పనిచేస్తున్న మండలంలోని ఓ గ్రామంలోని బాలికకు మాయమాటలు చెప్పి లోబర్చుకునేందుకు ప్రయత్నించాడు. గతకొన్ని రోజుల నుంచి అమ్మాయితో మాట్లాడటం, చాటింగ్ చేయడం వంటివి చేసి అత్యాచారానికి ఒడిగట్టాడు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ



నవతెలంగాణ -గట్టు
మండలం, పరిధిలోని బోయల గూడెం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం బోయల గూడెం వై జంక్షన్ లో శుక్రవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ మేకల సుమతి రామాంజ నేయులు గ్రామ సర్పంచ్ రాణి వీరేష్ గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు భీమేష్, గ్రామ పెద్దలు భీమరయుడు, హన్మంతు, ఎండీ ఖాసీం, బోయ క్రిష్ణ, నల్లంగి తిమోతి, హన్మంతు, దుబ్బ నర్సన్న, గట్టయ్యల్ల తిమ్మప్ప, మూకన్న ఆనంద్ సల్మాన్, శ్యామెల్, గ్రామ పెద్దలు మరియు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ- తాడూర్
మండలం ఐతోలు పరిషత్ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్స్ పాటల పోటీలు నేతాజీ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అసెంబ్లీ నాయకులు మండల ఇంచార్జ్ కొండ నాగేష్ హాజరయ్యారు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు పాఠ్యపుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. వీరికి నేతాజీ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లోహిత్‌రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, కిషన్, వెంకట్‌రెడ్డి, మహేష్, స్కూల్ హెచ్‌ఎం ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

స్థాయికి అనుగుణంగా పరీక్షా పత్రాలు రూపొందించాలి

కందనూలు: విద్యార్థుల స్థాయికి అనుగుణంగా పరీక్షా పత్రం రూపొందించాలని ఎస్సే టు పరీక్షా పత్రాల తయారీ కార్యశాలను ప్రారంభిస్తూ డీఈవో డాక్టర్ గోవిందరాజులు సూచించారు. పరీక్షా పత్రాన్ని ఒకటి నుంచి ఐదోతరగతి వరకు ఎఫ్‌ఎల్‌ఎన్‌కు అనుగుణంగా రూపొందించాలని 6 నుంచి 8 తరగతి వరకు ఎస్‌ఏ వన్ పేపర్ రూపంలోనే రూపొందించాలని, 9వ తరగతి పరీక్ష పత్రాన్ని ఎస్ సీఈఆర్టీ రూపొందించిన బ్లూప్రింట్ ఆధారంగా రూపొందిం చాలని సూచించారు. పరీక్ష పత్ర తయారీలో సరళ భాష వాడాలని వెయి టేజికి అనుగుణంగా ప్రశ్నాపత్రాన్ని తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి కార్యదర్శి రాజశేఖర్ రావు, జిల్లా నోడల్ అధికారి డి కురుమయ్య, డీసీఈబీ సహకార్యదర్శి డి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జంతువులు వన్యప్రాణులపై కరుణతో వ్యవహరించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్
జనవరి 14 నుంచి 31 వరకు జరుగుచున్న జంతువు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్లో జంతుసంక్షేమ సంస్థ చైర్మన్ కలెక్టర్ అధ్యక్షతన పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. జంతువులు వన్యప్రాణులపై కరుణతో వ్యవహరించాలన్నారు. జంతువులను హింసించడం వాటిని బహిరంగంగా బలి చేయడం వన్య ప్రాణులను వేటాడడం వంటివి నేరంగా పరిగణించడం జరుగుతుందని హెచ్చరించారు. జంతువులు వన్యప్రాణులపై కరుణ చూపించాలని ఎక్కడైనా దొరికిన అటవీ శాఖ అధికారులకు అప్పగించాలని లేదా అడవిలో వదిలివేయడం చేయాలన్నారు. పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు రోగ నిరోధక టీకాలు ఇప్పించాలని తద్వారా రేబిస్ లాంటి ప్రాణాంతక వ్యాధి నుండి జంతువులతో పాటు మనుషులు రక్షణ పొందొచ్చనని తెలిపారు. మాంసానికి ఉపయోగించే మేకలు, గొర్రెలు వాటిని బహిరంగ ప్రదేశాలలో కాకుండా స్లాటర్ కేంద్రాలలోనే వధించాలని, వైద్యపరీక్షల అనంతరం ఎలాంటి అనారోగ్యంతో లేదని డాక్టర్ ద్వారా ధ్రువీకరణ పొందాకే బలి చేయాలన్నారు. వీధి కుక్కలను నియంత్రించడానికి కుటుంబ నియంత్రణ పద్ధతులు అమలు చేయాలని పశు సంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జంతు సంక్షేమ సంస్థ ద్వారా రూపొందించిన కరదీపికను విడుదల చేశారు. అదేవిధంగా మన ఊరు మనబడి మొదటి విడతలో ఎంపిక చేసిన పాఠశాలల మరమ్మత్తు పనులు మౌలిక సదుపాయాలు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ వీడియో కాన్ఫరెన్స్‌హాల్లో టీఎస్ ఈడబ్ల్యూ, ఐడీసీ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మన ఊరు-మనబడి పనులు ఆలస్యం కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో వేగం పెంచాలని ఇంకా చేసిన పనికి బిల్లులు సైతం సకాలంలో తయారు చేసి కలెక్టర్ లాగిన్‌కు పంపలే కపోతున్నారన్నారు. ఇప్పటివరకు కేవలం 6.47కోట్లు మాత్రమే బిల్లులు పేమెంట్ చేశారని, బిల్లులు సకాలంలో చెల్లించకపోతే పని ఎలా చేస్తారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల్లో వేగం పెంచాలని, 15 రోజుల్లో పనులు పూర్తయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ రాము, ఏఈలు,అదనపు కలెక్టర్ మిట్టల్, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ శ్రీనివాస్, అటవీ శాఖ సిబ్బంది శ్రీనివాసులు, డైరీ ఫార్మ్ నెంబర్లు జి రాఘవరెడ్డి, గోశాల మెంబర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ - ఊరుకొండ
మండల కేంద్రంలోని హైవేపై సర్వే నెంబర్ 402, 403, 410 వ్యవసాయ భూమి 42 ఎకరములు, ఇట్టి భూమికి పట్టదారులు పాండురంగరావు, రక్షిత కౌలు దారు దళితుడు అంతయ్య, ఇతడి వారసులు ఐదు మంది ఆడ బిడ్డలు, ఈ భూమి పర్మనెంట్ ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉన్నదని, ఈ భూమిపై బీఆర్‌ఎస్ నాయకుల కన్ను పడిందని.. ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి హైకోర్టు ఉత్తర్వులు పక్కన పెట్టి రక్షితకౌలు దారులను పక్కనపెట్టి, వ్యవసాయ భూమిని ప్లాట్స్ చేసి అమ్ముటకు, కమర్సియల్ కింద అక్రమంగా వ్యవసాయ భూమిని మార్చారు. మొన్న ఈ వెంచర్‌లో తప్పుడు పద్ధతులు పాటిస్తున్నారని బీజేపీ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్ మీద ఎమ్‌జేఆర్ తన అనుచరులతో దాడి చేసిన సంగతి తెల్సిందే.. దళితుల రక్షిత కౌలుదారులుగా ఉన్న భూమిని అక్రమంగా లే ఔట్ చేసిన ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డిపై చట్టపరమైన చర్యతీసుకోవాలని బీజేపీ అచ్చంపేట నేత, ప్రముఖ దళిత నాయకులు దేవని సతీష్ మాదిగ బాధితులకు అండగా ఉంటూ జిల్లా రెవెన్యూ కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మరికల్ పంచాయతీ కార్యదర్శికి సన్మానం



నవతెలంగాణ -మరికల్
మండల పరిధిలోని గాజులయ్య తాండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, వితరణ చేసిన పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్‌రావును సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో ఉండాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోనే గాజులతాండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంగ న్వాడీ విద్యార్థులకు ,కార్యదర్శి శ్రీనివాసరావు తన సొంత ఖర్చులతో రూ. 10 వేలతో ప్లేట్లు, గ్లాసులు, విద్యార్థులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులు వారి అవసరాలు తీర్చడం కోసం వాళ్ల తల్లిదండ్రులకు చాలా కష్టంగా ఉంటుందని, విద్యార్థులు మధ్యాహ్న భోజనం సమయంలో విద్యార్థులకు సరైన ప్లేట్లు, లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో స్పందించిన పంచాయతీ కార్యదర్శి తన సొంత ఖర్చుతో పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు వితరణ చేయడం సంతోషకరమని ఉన్నారు. అనంతరం కార్యదర్శికి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ రాములు నాయక్ , ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల కోసం స్థల పరిశీలన

- తాసిల్దార్ శ్రీనివాసులు



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి
మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలను నిర్మించేందుకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తాసిల్దార్ శ్రీనివాసులు తన సిబ్బందితోపాటు మండల బీఆర్‌ఎస్ నాయకులు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యకు చాలా ప్రాముఖ్యత ఉందని మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చొరవతో మండల ప్రజలకల నిజమవు తుందన్నారు. అందుకోసం కుందేళ్ల బండ, అయ్యప్పస్వామి టెంపుల్, షెడ్యూల్ కులాల వసతిగృహం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం పక్కన, ప్రభుత్వ స్థలాలను పరిశీలించమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివన్న గౌడ్, సర్వే రాంబాబు, గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సోమిశెట్టి రాజశేఖర్, లక్ష్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు మంత్రులు రాక

నవతెలంగాణ- ధరూరు
జిల్లా కేంద్రంలోని మార్కెట్‌యార్డ్ నూతన చైర్మెన్‌గా పచ్చర్ల శ్రీధర్‌గౌడ్ ప్రమాణస్వీకారం చేస్తున్న నేపథ్యంలో జిల్లాకేంద్రానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరుకానున్నారు.

నామకరణోత్సవంలో మున్సిపల్ చైర్మన్

జిల్లా కేంద్రంలోని రైల్వే క్వార్టర్స్‌లో జరిగిన బీఆర్‌ఎస్ నాయకుడు రైల్వే సతీష్ తుమ్ముడు బుచ్చిబాబు కుమార్తె నామకరణోత్సవంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ హాజరై చిన్నారికీ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టీ.శ్రీను దౌలు, నాయకులు బొట్టు సుధాకర్, గోనెగండ్ల జగదీష్, వడ్డేకృష్ణ, వీరేష్, మనోజ్, దివ్య, నర్సింహులు, రాజు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా డీఎన్ ఆర్..

- సర్పంచ్ రజిత కృష్ణయ్య

నవతెలంగాణ - ఊరుకొండ
మృతుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉంటు, బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయుతనిస్తున్న మాధారం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి అని గుడిగాని పల్లి సర్పంచ్ రజిత కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గుడిగానిపల్లి గ్రామానికి చెందిన కావలి బాలయ్య(50) అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ద్యాప నిఖిల్ రెడ్డి గారికి తెలియజేసారు. తక్షణమే స్పందించిన నిఖిల్ రెడ్డి డి ఎస్ ఆర్ యువసేన పేరిట రూ.5000/- తక్షణ ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత కృష్ణయ్య మాట్లాడుతూ.. ద్యాప నిఖిలన్న మండలంలోని ప్రతి పేద కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని, బాధితులు ఆత్మస్థైర్యంతో ఉంటూ మాకు ఆపద అంటే నిఖిల్ అన్న సహాయం తప్పక వస్తుందని ధైర్యంగా ఉంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి, రుక్మారెడ్డి, ఇద్దయ్య, కృష్ణారెడ్డి, రామచంద్రయ్య, బాలస్వామి, బాలయ్య, స్వామి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

నవ తెలంగాణ - వంగూరు
కంటి చూపుతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ టెస్టులు నిర్వహిస్తున్నామని డాక్టర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని తుమ్మలపల్లిపంచాయతీ ఆవరణంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి ఎంపీవో లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ పట్టించుకోని వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కంటి చూపు ప్రతి ఒక్కరికీ అవసరమని అధికారులు ముఖ్యంగా డాక్టర్ బృందం ముందంజలో ఉండి పేదలకు సేవలందించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సుధాకర్, పీహెచ్‌ఎన్ రాణెమ్మ, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ సందీప్, డీఈవో రాకేష్, ఏఎన్‌ఎంలు వెంకటమ్మ, చంద్రకళ, లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తలు జ్యోతి, చంద్రకళ, అనసూయ, వసంత, పద్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ- గట్టు
మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని అకస్మాతిగా ఎంపీపీ విజయ్ కుమార్ తనిఖీ చేశారు. అక్కడున్న డాక్టర్లతో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు అంతేకాకుండా ఓపీల గురించి తెలుసుకున్నారు. శుక్రవారం ఓపీలు 263 మందిని పరిశీలించినట్లు డాక్టర్ తెలియజేశారు. పరిశీలించి రీడింగ్ అద్దాలు 23 మందికి అందిచామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆనంద్‌గౌడ్, చంటి తదితరులు పాల్గొన్నారు.



వంగూరులో..

మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి పరిహారం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ



నవతెలంగాణ-అలంపూర్
అలంపూర్ మున్సిపాలిటీలో కార్మికుడిగా పనిచేస్తున్న శాలన్న అనే కార్మికుడు గురువారం రాత్రి మృతి చెందినట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు శాలన్న గత 9 సవత్సరాలుగా మున్సిపల్ కార్మికుడుగా పనిచేస్తున్నాడని, ఆయన చనిపోవడంతో కుటుంబం ఆధారం కోల్పోయిందని, కార్మికుల కుటుంబానికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని, ఆయన సర్వీసును దృష్టిలో పెట్టుకొని అతనికి నష్ట పరిహారం చెల్లించాలని, సర్వీసు కాలం మొత్తానికి గ్రాట్యూటీ, పిఎఫ్ చెల్లించాలని, కుటుంబములో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

తపాలా శాఖలో భారీగా పెరిగిన వడ్డీ రేట్లు

నవ తెలంగాణ -ఊట్కూర్
తపాలా శాఖలో కొత్త వడ్డీ రేట్లతో ఈ నెల 28 న అన్ని పోస్టల్ బ్రాంచ్ లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తపాలా ఇన్స్పెక్టర్ రవికుమార్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు సేవలు అందించే తపాలాశాఖ బంపర్ ఆఫర్ ప్రకటించిందన్నారు. పలుపథకాలపై భారీగా వడ్డీరెట్లు పెంచిందని, 28 జనవరి నుంచి మార్చి 31 వరకు వడ్డీరెట్లు వర్తించనున్నాయన్నారు. కొత్త వడ్డీరేట్లతో ఈ నెల 28 నుంచి 30 వరకు పేట సబ్ డివిజన్‌లో అన్నితపాలా కార్యాల యాలలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

హై స్కూల్‌కు మైక్ సెట్ వితరణ



నవతెలంగాణ- అలంపూర్
మండల పరిధిలోని లింగనవాయి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ. 11వేల విలువ గల మైక్‌సెట్‌ను పూర్వ విద్యార్థి, డీవైఎఫ్ఐ నాయకులు అలీఅక్బర్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణయ్యకు అందజేశారు. పూర్వ విద్యార్థి అలియా అక్బర్‌ను ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటనాయుడు, రాజారెడ్డి, ప్రణీత కుమారి, పార్వతమ్మ, శ్రీనివాసులు, రాముడు, జహీద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ- నారాయణపేట టౌన్
ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని దళిత అమ్మాయి యశోదను మోసం చేసి ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం దామరగిద్ద మండలం గత గ్రామంలోని మృతురాలు యశోద కుటుంబాన్ని పరామర్శించారు. యశోద మృతికి కారకులైన సుదర్శన్‌రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు కారకులైన వారికి టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అండగా నిలు స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకురాలైన యశోదను ప్రేమ పెళ్లి పేరుతో మోసం చేసిన సుదర్శన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, అసెంబ్లీ అధ్యక్షుడు హన్మంతు, బీఎస్పీ నాయకులు గౌతమ్, సతీష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట
పశువుల కృతిమ గర్భాధారణ శిబిరాలను పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి శ్రావణి ఉన్నారు. శుక్రవారం మండలంలోని బావాజీపల్లిలో పశువులకు కృతిమ గర్భధారణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 34 పశువులకు చూడి పరీక్షలు చేసి వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగవీరయ్య, పశు వైద్యసిబ్బంది తిరుపతయ్య, గోపాలమిత్రులు జగజీవన్‌స్వామి, పాడి రైతులు శేఖర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధుకు నిధులు విడుదల చేయాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న



నవతెలంగాణ -కందనూలు
పెండింగ్‌లో దళిత బంధు నిధులు విడుదల చేయాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ నుంచి కలెక్టరేట్ కా ర్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న మాట్లాడుతూ.. దళితులకుకేటాయించిన దళితబంధు 17700 నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 1500 యూనిట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం పర్వతాలు, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు హనుమంతు, నాయకులు జగన్, రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ నెల 29న టెంకాయల వేలంపాట

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి
మండలంలోని దేవుని తిరుమలాపూర్‌లో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 29న ఉదయం 9 గంటలకు ఆలయం వద్ద టెంకాయల వేలంపాటను నిర్వహిస్తున్నట్లు ఆలయ గౌరవ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ వన్నోజుల సత్యం శుక్రవారం ప్రకటనలో తెలిపారు.. ఈ టెంకాయ వేలం పాటలో ఆసక్తి కలవారు ముందుగా రెండు వేలను డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు. అదేవిధంగా సమగ్ర సమాచారంకోసం నెంబర్లకు 9440789374, 9398773685 సంప్రదించాలన్నారు.